# SSC PUBLIC EXAMINATIONS : 2021
# MODEL PAPER - 1
## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 100** **Time : 3.15 Hrs.**

### సెక్షన్ - I

**సూచన :** 1. ఈ సెక్షన్‌లో ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువసార్లు సమాధానం వ్రాస్తే మునుపటి సమాధానం మాత్రమే పరిగణించబడుతుంది. **12 × 1 = 12**

2. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి.

3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు

1. భారతదేశము - K ?
దక్షిణ భారతదేశము - ?
సరైన సమాధానమును సమాధాన పత్రముపై వ్రాయుము.

2. ఉపాధ్యాయుడు, వైద్యుడు, కూరగాయలు అమ్మేవ్యక్తి, న్యాయవాది
వేరుగా ఉన్నదానిని గుర్తించి వ్రాయుము.

3. 1) హిమాలయాలలో అనేక మంచు పర్వతాలు గతకొద్ది సంవత్సరాలలో కరిగిపోయాయి.
పై అంశము శీతోష్ణస్థితికి సంబంధించినదా, వాతావరణానికి సంబంధించినదా వ్రాయుము.

4. ఈ క్రింది వానిలో దక్కను పీఠభూమిలో పడమరవైపు ప్రవహించే నది ఏది?
ఎ) మహానది బి) మహినది సి) కావేరీ నది డి) గోదావరి నది

5.



పై చిత్రానికి ఒక శీర్షిక వ్రాయుము.

6. ఎ) సాంకేతిక పనివాళ్ళగా చెయ్యటానికి భారతదేశం నుంచి సౌదీ అరేబియాకు వెళ్ళారు.
బి) బీహారు నుంచి పంజాబుకు వెళ్ళే వ్యవసాయ కూలీలు
పై వాటిని అంతర్గత మరియు అంతర్జాతీయ వలసలుగా వర్గీకరించుము.

7.



పై చిత్రంలోని వ్యక్తిని గుర్తించుము.

8. సన్‌యోట్‌సేన్ మూడు సిద్ధాంతాలేవి?

9. 'భారత జాతీయ సైన్యము' అధ్యక్షుడెవరు?

10.



పై లోగో దేనిని తెలియజేస్తుంది ?

11. 1) భారతరాజ్యాంగ నిర్మాతలు దేశంలోని కొన్ని ప్రాంతాలకే ప్రాతినిథ్యం వహించారు.

పై వాక్యాన్ని సరిచేసి వ్రాయుము.

12. పంచశీల ఒప్పందము ఈ రెండు దేశాల మధ్య కుదిరినది.

1) భారతదేశము – పాకిస్తాన్ 2) భారతదేశము – చైనా
3) భారతదేశము – టిబెట్ 4) భారతదేశము – బంగ్లాదేశ్

## సెక్షన్ – II $8 \times 2 = 16$

**గమనిక :**

1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

13. పడమర ఉన్న గుజరాత్ కంటే తూర్పున ఉన్న అరుణాచల్‌ప్రదేశ్‌లో సూర్యోదయం రెండు గంటల ముందు అవుతుంది. కాని గడియారాలు ఒకే సమయాన్ని సూచిస్తాయి. ఎందువల్ల?

14. ఈ క్రింది వాటిని స్థాయి క్రమంలో వ్రాయుము ?

పట్టణాలు, గ్రామాలు, మహానగరాలు, ఆవాసప్రాంతాలు.

15. మీ ప్రాంతంలోని ఏవైనా రెండు వ్యవసాయేతర కార్యకలాపాలను వ్రాయుము.

16. కనీస మద్దతు ధర అనగానేమి?

17. ఓటుహక్కు ప్రాధాన్యతను తెలియచేస్తూ రెండు నినాదాలు వ్రాయము.

18.



1) రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఆధీనములో ఉన్న భారతదేశపు పొరుగు దేశమేది?

2) రెండవ ప్రపంచ యుద్ధ సమయములో జపాన్ ఆధీనములో ఉన్న సముద్రమేది?

19. ఈ క్రిందివి ప్రపంచ గొప్ప ఆర్థిక మాంద్య లక్షణాలు

1. అధిక ఉత్పత్తి 2. .................... 3. ......................

ఆర్థిక మాంద్యం యొక్క రెండు లక్షణాలను వ్రాయుము.

20. 'తెభాగ' ఉద్యమ ప్రాముఖ్యతను వ్రాయుము.

## సెక్షన్ - III

**8 × 4 = 32**

**గమనిక :**

1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

21. ఇద్దరు వ్యక్తులు వాదించుకోవటం మీరు వింటున్నారు.

ఒకరు ప్రపంచీకరణ మనదేశ అభివృద్ధిని కుంటుపరిచిందంటున్నారు?


మరొకరు ప్రపంచీకరణ భారతదేశము అభివృద్ధి చెందటానికి సహాయపడుతోందని అంటున్నారు.

పై వాదనలకు మీరు ఎలా స్పందిస్తారు.

22. పాఠశాల విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నూతనముగా ప్రారంభించిన నాలుగు కార్యక్రమాలను పేర్కొనుము.

23. లింగనిష్పత్తి చాలా ఎక్కువగా కాని, లేదా చాలా తక్కువగా గాని సమాజముపై పడే ప్రభావాన్ని పేర్కొనండి.

24.




పై పటమును పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

1) దక్కను పీఠభూమి ఉత్తర సరిహద్దు ఏది?

2) తూర్పు కనుమలు మరియు పశ్చిమకనుమల మధ్య భౌగోళిక స్వరూపము ఏది?


3) వింధ్య పర్వతాలు మరియు సాత్పూర పర్వతాల మధ్య ప్రవహిస్తున్న నది ఏది?

4) భారతదేశములో ఏ దిక్కున ఆరావళి పర్వతాలు కలవు?

25. ప్రపంచశాంతిని పరిరక్షించుటలో ఐక్యరాజ్యసమితి పాత్రను తెలుపుము.

26. రష్యా విప్లవము రష్యన్ సమాజములో తెచ్చిన ఏవైనా నాలుగు మార్పులను వ్రాయుము.

27.




పై గ్రాఫ్‌ను పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

1) ఏయై దశాబ్దాలలో అత్యధిక రాజ్యాంగ సవరణలు చేయబడినవి?

2) 1950 మరియు 2013ల మధ్యకాలంలో చేసిన మొత్తం రాజ్యాంగ సవరణలేవి?

28. "ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక రాజకీయ వ్యవస్థలుగా ప్రజాస్వామ్యాలే ఉన్నాయి. దీనితో దీనిని ఏకీభవిస్తావా? లేదా? కారణాన్ని వివరించండి.

## సెక్షన్ - IV $5 \times 8 = 40$

**గమనిక :**

1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

29. హిమాలయాలు ప్రస్తుతస్థానములో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఎలా ఉంటాయి?

(లేదా)

"వ్యర్థపదార్థాలు, కాలుష్యం తక్కువగా ఉండేలా మన జీవన సరళిని మార్చుకోవటం పైన పర్యావరణ సమస్యల పరిష్కారం ఆధారపడి ఉంటుంది.


ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో చెత్త కాలుష్యం విడుదల సమస్యలను అధిగమిస్తున్న వివిధ పద్ధతులను పేర్కొనుము.

30. బాలురతో పోలిస్తే బాలికల విద్యకు తల్లిదండ్రులు ఎందువల తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు?

(లేదా)

భూగోళం వేడెక్కడంలో శీతోష్ణస్థితిలో మార్పులు ఏ విధముగా కారణమవుతున్నాయి? భూగోళం వేడెక్కడము తగ్గించడానికి కొన్ని చర్యలను సూచించండి.

31.



పై రేఖా చిత్రాన్ని పరిశీలించి ఈ క్రిందిప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

1) పై రేఖాచిత్రం దేనిని తెలియజేస్తుంది?


2) ఏ దేశము యొక్క సైన్యము ఎక్కువగా ఉన్నది?

3) ఏ దేశము యొక్క వ్యయము స్థూల జాతీయోత్పత్తిలో ఎక్కువగా కలదు?

4) భారతదేశము, పాకిస్తాన్‌ల మధ్య పై రేఖాచిత్రం ప్రకారము ఆయుధ పోటీ ఉన్నదా?

(లేదా)

కాలపట్టిక




పై కాలపట్టికను పరిశీలించి, ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయము.

1) రెండవ ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలైనది?

2) 1945లో జరిగిన రెండు ముఖ్యమైన సంఘటనలను తెలుపుము.

3) మొదటి ప్రపంచ యుద్ధానంతరం జరిగిన సంధి ఏది?

4) రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఏది?

32. రెండు ప్రపంచ యుద్ధాల కారణాల మీద క్లుప్తంగా వ్రాయండి. ప్రపంచంలో ఏదైనా దేశాలలో ఈనాటికి అంశాలు ఏవైనా ఉన్నాయా?

(లేదా)

భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలేవి.

33. భారతదేశ పటములో ఈ క్రింది వాటిని గుర్తించుము.

1) తూర్పు కనుమలు, పశ్చిమ కనుమలను కలిపే పర్వతాలు

2) జైపూర్ రాజధానిగా ఉన్న రాష్ట్రము 3) బోపాల్

4) సర్కారు తీరము (లేదా)

5) మాల్వా పీఠభూమి

6) ఢిల్లీ

7) అతి పొడవైన హిమాలయ నది 8) ఆరావళి పర్వతాలు

33. ప్రపంచ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించండి.

1) హిట్లర్ పాలించిన దేశం 2) రెండు ప్రపంచ యుద్ధాల ప్రారంభములోనూ ప్రవేశించిన దేశము

3) జపాన్ 4) హిందూ మహాసముద్రం

(లేదా)

5) పోర్చుగల్ 6) బ్రెజిల్

7) 1971లో భారత పాకిస్తాన్ యుద్ధ ఫలితంగా ఏర్పడిన పొరుగు దేశము

8) ఆసియాలో ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యదేశము

# జవాబులు

## PRINCIPLES OF VALUATION

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 100** **Time : 3.15 Hrs.**

### సెక్షన్ - I

అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు

1. అనైముడి
2. కూరగాయలు అమ్మేవ్యక్తి
3. శీతోష్ణస్థితి
4. మహినది
5. పర్యావరణాన్ని అవసరానికి మించి వాడరాదు.

(లేదా)

మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణ తప్పని సరి

(లేదా)

పర్యావరణాన్ని కాపాడండి - మన భవిష్యత్తును కాపాడండి.

ఏదైనా ఇతర సంబంధిత శీర్షికకు మార్కు ఇవ్వబడుతుంది.

6. ఎ) అంతర్జాతీయ వలసలు

బి) దేశీయ వలసలు $\frac{1}{2} + \frac{1}{2} = 1$ మార్కు

7. డా॥ బాబూ రాజేంద్రప్రసాద్
8. సన్ - జాతీయవాదము

మిన్ - ప్రజాస్వామ్యము

చుయ్ - సామ్యవాదము (ఏవైనా రెండు పాయింట్లు $2\times\frac{1}{2} = 1$)

9. సుభాష్ చంద్రబోస్
10. అంతర్జాతీయ మహిళల ఓటుహక్కు ఉద్యమము
11. భారతరాజ్యాంగ నిర్మాతలు దేశంలోని అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించలేదు.
12. భారతదేశము - చైనా

### సెక్షన్ - II

13. 1) భారతదేశం గుండా పోయే రేఖాంశాల సంఖ్య 30

2) మనదేశానికి తూర్పువైపున సరిహద్దు రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్ మరియు పడమరవైపున గల చిట్టచివరి రాష్ట్రం గుజరాత్

3) సూర్యుడు 30 రేఖాంశాలు దాటడానికి $2\frac{1}{2}$ గం॥ సమయము పడుతుంది.

4) భారతప్రామాణిక రేఖాంశము $82\frac{1}{2}$ తూర్పురేఖాంశము ఆధారంగా దేశములో సమయాన్ని కొలుస్తారు.

కావున రెండు ప్రదేశాలలోన గడియారము ఒకే సమయాన్ని సూచిస్తుంది.

ప్రతి పాయింట్‌కు $\frac{1}{2}$ మార్కు. $4\times\frac{1}{2} = 2$మా.

14. మహానగరాలు

పట్టణాలు

గ్రామాలు

ఆవాసప్రాంతాలు.

స్థాయి క్రమంలో వ్రాసిన ప్రతి పాయింట్‌కు $\frac{1}{2}$ మార్కు. $4\times\frac{1}{2}$ = 2మా.

15. 1) మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకములో పనిచేసే శ్రామికులు

2) డైయిరీలో ఉపాధి పొందేవారు

3) రవాణా రంగము

4) కుండలు చేసేవారు

5) షాపుల నిర్వహకులు

6) చేనేతవారు

7) బుట్టలు అల్లేవారు

ఏవైనా రెండు పాయింట్లు 2 × 1 = 2 మా.

16. మిగిలిన ఆహార ధాన్యాలను కొనుగోలు చేయటానికి భారత ప్రభుత్వం ప్రతిఏటా ప్రకటించే ధరను కనీస మద్దతు ధర అందురు. ఇది కొన్ని పంటలకు మాత్రమే వస్తుంది.

సరైన నిర్వచనమునకు 2 మార్కులు.

17. ఓటు వేయి. నీ తలరాత మార్చుకో.

ఓటును మద్యానికి, మందుకు అమ్ముకోవద్దు.

ఓటు విలువైనది

ఓటు బుల్లెట్ కంటే శక్తివంతమైన ఆయుధము.

ఏవైనా రెండు పాయింట్లు లేదా ఇతర సంబంధిత పాయింట్లు 2 × 1 = 2 మా.

18. 1) బర్మా 2) పసిఫిక్ మహాసముద్రము

ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు. 2 × 1 = 2 మా.

19. డిమాండ్‌లో తగ్గుదల

నిరుద్యోగిత

ధరల తగ్గుదల

ప్రజల కొనుగోలు శక్తి తగ్గుదల

ఏవైనా రెండు పాయింట్లు 2 × 1 = 2 మా.

20. 1) బెంగాల్‌లో పెద్ద భూస్వాముల నుంచి చిన్నరైతులు భూమిని సాగుకు తీసుకుంటారు.

2) చిన్నరైతులు తమ కౌలు క్రింద పంట ఉత్పత్తిలో సగభాగం మాత్రమే పొందుతున్నారు.

3) చిన్నరైతులు తమ వాటాను మూడిట రెండువంతులకు పెంచాలని కోరారు.

4) రైతులు చేసే ఈ ఉద్యమాన్ని 'తెభాగ ఉద్యమము' అందరు.

నాలుగు పాయింట్లు 2మార్కులు $4\times\frac{1}{2}$ = 2 మా.

## సెక్షన్ - III

1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

21. 1. ప్రపంచీకరణ దేశాభివృద్ధికి ఆటంకము.

ఎ) చిన్న ఉత్పత్తిదారులు ఇతర దేశాల నుంచి వచ్చే దిగుమతుల నుంచి తీవ్రపోటీని ఎదుర్కొంటారు.

బి) బహుళజాతి కంపెనీలు ఒక దేశం నుంచి మరొక దేశానిక తరలిపోతాయి. దీనివలన కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదు.

2. ప్రపంచీకరణ భారతదేశ అభివృద్ధికి తోడ్పడుతుంది.

ఎ) వినియోగదారుడు మార్కెట్‌లో తీవ్రమైన పోటీవలన నాణ్యమైన వస్తువులు తక్కువ ధరకే లభించును.

బి) మార్కెట్‌లో అనేక రకాల వస్తువులు దొరుకుతాయి. వినియోగదారుడు తన ఇష్టం వచ్చిన వస్తువులను ఎంపిక చేసుకోవచ్చును.

సి) విదేశీ కంపెనీలు దేశానికి రావడము వలన ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.

ప్రపంచీకరణ వలన కలిగే అన్ని ప్రభావాలు అనుకూమైనవి కానప్పటికిని అది ప్రస్తుత పరిస్థితులలో తప్పనిసరైనది. ప్రభుత్వము వినియోగదారులను, కార్మికులను కాపాడేలా సరైన చర్యలు తీసుకోవాలొ.

| | | |
|---|---|---|
| మొదటి అభిప్రాయము | : | 2 పాయింట్లు |
| | | ఏదైనా ఒక పాయింటు |
| | | 1 × 1 = 1 మా. |
| రెండవ అభిప్రాయము | : | ఏవైనా ఒక పాయింటు |
| | | 2 × 1 = 2 మా. |
| ముగింపు | : | 1 × 1 = 1 మా. |
| మొత్తం | = | 4 మా. |

22. 1. అమ్మఒడి

2) మధ్యాహ్న భోజనము (క్రొత్తమెనూ)

3) జగనన్న విద్యాకానుక

4) అన్ని తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందచేయుట

ప్రతిపాయింట్‌ను 1 మార్కు 4 × 1 = 4 మా.

23. 1) లింగనిష్పత్తి సమాజములో దాగి ఉన్న లింగ వివక్షతను తెలియజేస్తుంది.

2) అభివృద్ధిలో మహిళలు మరియు బాలికలు తక్కువ అవకాశాలను పొందుతున్నారు.

3) బాల్యవివాహాలు ప్రోత్సహించబడతాయి.

4) వివాహ వ్యవస్థలో లింగ అసమానత్వము ఏర్పడుతుంది.

5) జననరేటు కూడా తగ్గుతుంది.

ఏవైనా నాలు పాయింట్లు 4 మార్కులు 4 × 1 = 4 మా.

24. 1) మాల్వా పీఠభూమి

2) దక్కను పీఠభూమి

3) నర్మదానది

4) వాయువ్యదిశ

ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు 4 × 1 = 4 మా.

25. ప్రపంచశాంతి – ఐక్యరాజ్య సమితి పాత్ర

1) సభ్యదేశాల మధ్య యుద్ధాలను, తగాదాలను నిర్మూలించడానికి ప్రయత్నం చేసింది.

2) సంప్రదింపులు, మధ్యవర్తిత్వము ద్వారా సంఘర్షణలను నివారిస్తుంది.

3) ఇండోనేషియాకు స్వాతంత్ర్యము ఇప్పించింది.

4) యూదులు, అరబ్బులు మధ్య వివాదాన్ని 'ఇజ్రాయిల్' అనే ప్రత్యేక దేశం ఏర్పాటు చేయడం ద్వారా పరిష్కరించింది.

5) సూయజ్‌కాలువ విషయములో ఇంగ్లండు, ఈజిప్టు మధ్య యుద్ధాన్ని నివారించింది.

6) ఆఫ్రికాలో నమీబియాకు దక్షిణ ఆఫ్రికా నుంచి స్వాతంత్ర్యం ఇప్పించింది.

7) బెల్జియం నుంచి కాంగోకు విముక్తి కల్పించింది.

8) ఇరాక్ నుంచి కువైట్ దేశానికి విముక్తి కల్పించింది.

ఏవైనా నాలుగు పాయింట్లు 4మార్కులు $4 \times 1 = 4$మా.

26. 1) ప్రణాళికాబద్ధమైన విధానాలు

2) భూస్వాముల నుంచి మిగులు భూములను స్వాధీనం చేసుకొనుట

3) సామూహిక వ్యవసాయము ప్రోత్సహించబడింది.

4) పరిశ్రమలను, బ్యాంకులను జాతీయం చేయడము జరిగినది.

5) ప్రతి ఒక్క వ్యక్తికి పని కల్పించడమైనది.

6) పారిశ్రామికీకరణ వలన సమాజములో మధ్యతరగతి వర్గము ఏర్పడినది.

7) ప్రజారోగ్యవ్యవస్థను పటిష్టపరచడము జరిగినది.

8) విస్తృతమైన పాఠశాల వ్యవస్థ ఏర్పాటు చేయడమైనది.

ఏవైనా నాలుగు పాయింట్లు 4మార్కులు $4 \times 1 = 4$మా.

27. 1) 1971–'80, 1981 –'90

2) 99 సవరణలు

ప్రతి సరైన సమాధానానికి 2 మార్కులు $2 \times 2 = 4$ మా.

28. 1) అవును, ప్రజాస్వామ్యాలు అన్ని రకాల ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాయి.

2) ప్రపంచములో ప్రజాస్వామ్య వ్యవస్థలను అందరూ అంగీకరించారు.

3) ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా అధికార మార్పును చేయవచ్చును.

4) ప్రజాస్వామ్య దేశాలలో శాంతి భద్రతలు అత్యంత మెరుగుగా కలవు.

5) ప్రజాస్వామ్య దేశాలలో ప్రభుత్వాలు ప్రజా అనుకూలమైన చర్యలు మాత్రమే చేపట్టే అవకాశము ఉన్నది.

మొదటి పాయింట్ 1 మార్కు

ఏవైనా మిగిన 3 పాయింట్లు $3 \times 1 = 3$ మార్కులు

మొత్తం మార్కులు $= 1 + 3 = 4$మా.

## సెక్షన్ - IV $5 \times 8 = 40$

**గమనిక :**

1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

29. భారతదేశములో హిమాలయాలు ప్రస్తుత స్థానములో లేకపోతే

1) భారత ఉపఖండములో ఋతుపవన శీతోష్ణస్థితి ఉండేది కాదు.

2) మధ్య ఆసియా నుంచి వచ్చే కటిక చలిగాలులు భారతదేశంలో ప్రవేశించి ఉండేవి.

3) భారతదేశం మొత్తం ఎడారిగా మారి ఉండేది.

4) వేసవికాలములోను నీరు ప్రవహించే హిమాలయ నదులు ఉండేవి కావు.

5) భారతదేశములో వ్యవసాయ ఉత్పత్తులు చాలా తక్కువగా ఉండేవి. $4 \times 2 = 8$మా.

ఏవైనా నాలుగు పాయింట్లు 8 మార్కులు

$2 + 2 + 2 + 2 = 8$మా.

(లేదా)

చెత్త కాలుష్య విడుదల సమస్యలను అధికమిస్తున్న పద్ధతులు :

1) చెత్తను సాధ్యమైనంతమేర తగ్గించడము
2) చెత్తను తిరిగి ఉపయోగించుకునేలా ప్రణాళికలు తయారు చేయడము.
3) చెత్తను ఎక్కడ పడవేయకుండా చెత్తకుండీలలో వేయడము
4) చెత్త వేయడానికి ప్రతి ఇంటికి ఇవ్వబడిన ఆకుపచ్చ మరియు ఎరుపు డబ్బాలను జాగ్రత్తగా వినియోగించుట
5) వ్యర్థ పదార్థాలను వాతావరణం లోనికి పరిశ్రమలు, ఫ్యాక్టరీలపై పన్ను విధించుట
6) పెట్రోలు, డీజలు వాహనాలకు బదులు సోలారు, గ్యాస్ వాహనాలను ఉపయోగించుట
7) విద్యుత్ బ్యాటరీ వాహనాలను ఉపయోగించుట.
8) పురుగు మందులు, ఎరువులకు బదులు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడము
9) ప్రజలలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడము

ఏవైనా 8 పాయింట్లకు 8 మార్కులు $8 \times 1 = 8$

30. 1) తల్లిదండ్రులలో బాలుడు 'ఒక ఆస్థి' మరియు బాలిక 'ఒక అప్పు' అనే అభిప్రాయము కలదు.
2) బాలుడు తన వంశాన్ని నిలబెడతాడనే అభిప్రాయము కలదు.
3) బాలుడే తన వారసుడిగా తల్లిదండ్రులు భావిస్తారు.
4) వివాహము అయిన తర్వాత ఆడపిల్లల ఇంటిపేరు మారిపోవడము.
5) అమ్మాయిలు బాగా చదువుకుంటే తగిన వరుడును తీసుకుని రావడము కష్టము అనే భావన తల్లిదండ్రులలో ఉండటము.
6) అమ్మాయిలకు ఇంటిపనులు మరియు చిన్నపిల్లల సంరక్షణా బాధ్యతలు అప్పగించుట
7) గ్రామీణ ప్రాంతాలలో పేదరికము వలన బాల్యవివాహాలు చేయడము
8) ప్రస్తుత సమాజములో స్త్రీలకు భద్రతలేని పరిస్థితులు
9) లింగవివక్షత

సమాజములో స్త్రీ పట్ల తమ దృక్పథంలో మార్పు రావాలి. ఈ మార్పు విద్య ద్వారానే సాధ్యం. అందుకే కేంద్రప్రభుత్వము 'బేటీ పఢావో – బేటీ బచావో' అనే నినాదాన్ని ఇచ్చింది.

ఏవైనా 8 పాయింట్లకు 8 మార్కులు $8 \times 1 = 8$

(లేదా)

వాతావరణ మార్పు – భూగోళము వేడెక్కడము :

1) భూగోళము వేడెక్కినప్పుడు అంటార్కిటికా ప్రాంతంలో మంచు కరుగుతుంది.
2) భూగోళ ఉష్ణోగ్రతలు పెరగడము వలన మంచు క్రింద ఉన్న మిథేన్ వాయువు వాతావరణంలోకి విడుదల అవుతుంది.
3) దీనివలన మరింత వేడి పెరిగి మరింత మంచు కరుగుతుంది.
4) క్లోరోఫ్లోరా కార్బన్ వాయువులు ఓజోన్ ఒబీపరకు రంధ్రాలు ఏర్పరుస్తాయి.

ఏవైనా 4 పాయింట్లకు 4 మార్కులు $4 \times 1 = 4$

భూగోళము వేడెక్కటాన్ని తగ్గించే చర్యలు :

1) శిలాజ ఇంధనాలను ఉపయోగించుట తగ్గించడము.
2) ప్రత్యామ్నాయ ఇంధన మార్గాలను ప్రోత్సహించడము
3) అటవీకరణ ప్రోత్సహించుట
4) క్లోరోఫ్లోరో కార్బనులను నియంత్రించుట

5) భూమిపై వాడే ఎరువులు, రసాయనాల వినియోగాన్ని తగ్గించడము

6) పారిశ్రామిక వ్యర్థాలను రీసైకలింగ్ చేయడము

ఏవైనా 4 పాయింట్లకు 4 మార్కులు $4 \times 1 = 4$

మొత్తం = 4 + 4 = 8 మా.

31. 1) భారత పాకిస్తాన్‌ల మధ్య రక్షణ వ్యయ వృద్ధి

(లేదా)

భారత పాకిస్తాన్‌ల మధ్య రక్షణ వ్యయము

2) భారతదేశము

3) పాకిస్తాన్

4) అవును, రెండు దేశాల మధ్య ఆయుధపోటీ కలదు

(లేదా)

1) 1939

2) ఎ) రెండవ ప్రపంచ యుద్ధము బి) ఐక్యరాజ్యసమితి ఆవిర్భావము

ప్రతిసరైన సమాధానము $\frac{1}{2}$ మార్కు = $1 \times 1\frac{1}{2}$ = 1మా

3) వర్సయిల్స్ సంధి

4) ఐక్యరాజ్య సమితి

ప్రతిసరైన సమాధానము $4 \times 1$ = 4మా

32. రెండు ప్రపంచ యుద్ధాలు - కారణాలు

మొదటి ప్రపంచ యుద్ధం 1914-19 మధ్య జరగగా రెండవ ప్రపంచ యుద్ధం 1939-45 మధ్య జరిగినది. 19వ శతాబ్దంలో యూరప్‌లో రెండు ప్రపంచ యుద్ధాల కారణాలు మరియు అప్పటి పరిస్థితులు దాదాపు ఒక్కటే. అయితే యుద్ధానికి పురికొల్పిన తక్షణ కవ్వింపు చర్యలు మాత్రము వేరువేరుగా ఉన్నాయి

**1) దురాక్రమణ పూర్వక జాతీయవాదము :**

1) జాతీయవాదం అనే భావజాలం ఒక మంచి ప్రేరణ. అయితే ఈ భావజాలం తమ పట్ల గర్వాన్ని, ఇతరుల పట్ల ద్వేషాన్ని కలిగించడానికి ఉపయోగించుకున్నారు.

2) 19వ శతాబ్దంలో తమ జాతే గొప్పజాతి అని, ప్రపంచములో ఇతర జాతులపై పెత్తనము చేయాలనే వాదనను దురాక్రమణ పూర్వక జాతీయవాదం అందురు.

3) జర్మనీ, ఇటలీ దేశాలు దేని ద్వారా ఇతర దేశాలపై ద్వేషాన్ని కలిగించాయి.

4) దీనివలనే యూరప్ ఖండములో రహస్య కూటమిలు ఏర్పడ్డాయి.

**2. సామ్రాజ్యవాద్యము :**

1) యూరోపియన్‌లు రాజ్యాలు పరిశ్రమలలో ముడిపదార్థాల కోసం తయారైన వస్తువుల మార్కెట్ల కొరకు ఇతర దేశాలను ఆక్రమించుకోవడము ప్రారంభించాయి.

2) ఈ ఆక్రమించుకోవడములో పోటీ, సంఘర్షణలు యూరోపియన్ రాజ్యాల మధ్య ప్రారంభమయ్యాయి.

3) జర్మనీ, ఇటలీ దేశాలు దేని ద్వారా ఇతర దేశాలపై ద్వేషాన్ని కలిగించాయి.

4) దీనివలనే యూరప్ ఖండములో రహస్య కూటమిలు ఏర్పడ్డాయి.

**రహస్య ఒప్పందాలు :**

1) జర్మనీ, ఆస్ట్రియా, హంగరీ, 'త్రైపాక్షిక సంధి'గా ఏర్పడ్డాయి.

2) ఇంగ్లండు, ఫ్రాన్స్, రష్యాలు 'త్రైపాక్షిక ఒడంబడిక' పేరుతో రహస్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

3) ఈ ఒప్పందాలే స్వల్ప మార్పులతో రెండవ ప్రపంచయుద్ధంలోనూ కొనసాగాయి.

**సైనిక వాదము :**

1) యూరోప్‌లోని ప్రతిదేశము అతిపెద్ద సైనిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాయి.

2) ఆయుధాలు తయారుచేయుటలోనూ, ఆయుధాలు ప్రోగు చేసుకోవడంలోనూ ఐరోపా రాజ్యాల మధ్య పోటీ ఏర్పడినది.

3) యుద్ధాలు చేయుట పట్ల ప్రజలలో ఆసక్తి కలిగించబడినది.

4) వర్సయిల్స్ సంధి తర్వాత జర్మనీ దేశం మొత్తం ఆయుధాన్ని తయారుచేసే కర్మాగారంగా మార్చబడింది.

సమకాలీన ప్రపంచములో జాతీయవాదము, సైనికవాదము, పెట్టుబడిదారీ విధానము చైనా, కొరియా, పాకిస్తాన్, అమెరికా వంటి దేశాలలో కలదు. అయితే ప్రపంచములో ప్రజాస్వామ్య దేశాలు ఎక్కువగా ఉండుట వలన మరొక ప్రపంచ యుద్ధము వచ్చే అవకాశాలు చాలా తక్కువ.

| | |
|---|---|
| మొదటి పేరా | – 1 మా |
| 4 సబ్ హెడ్డింగ్స్ పాయింట్లతో కలిపి | – $4 \times 1\frac{1}{2} = 6$ మా |
| ముగింపు | = 1 |
| మొత్తం 1 + 6 + 1 | = 8మా |

(లేదా)

**భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలు :**

1) భారతరాజ్యాంగములో భారతదేశము పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను అనుసరిస్తుందని ప్రకటించడమైనది.

2) ప్రతి పౌరునకు ప్రాథమిక హక్కులు కలిగి ఉంటారు.

3) ప్రతి పౌరునకు ప్రాథమిక హక్కులు కూడా కలవు.

4) భారతదేశము ఏక పౌరసత్వాన్ని మాత్రమే అనుసరిస్తుంది.

5) సమాఖ్య సూత్రము ప్రకారము దేశములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన కలదు.

6) భారతదేశములో న్యాయసమీక్షాధికారంతో కూడిన స్వతంత్ర న్యాయవ్యవస్థకలదు.

7) ప్రజాసంక్షేమం దృష్ట్యా భారత రాజ్యాంగము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చేసిన సూచనలను ఆదేశ సూత్రాలు అందరు.

8) నిర్ణీ వయస్సు దాటిన పౌరులందరికి సార్వత్రిక వయోజన ఓటుహక్కు కల్పించడము జరిగినది.

33. ఎ) భారతదేశ పటములో ఈ క్రింది వాటిని గుర్తించుము.

1) నీలగిరి కొండలు 2) రాజస్తాన్ 3) భోపాల 4) సర్కారు తీరము

(లేదా)

5) మాల్వా పీఠభూమి 6) ఢిల్లీ 7) అతి పొడవైన హిమాలయ నది 8) ఆరవళి పర్వతాలు

33. బి) ప్రపంచ పటం

1) జర్మనీ 2) అమెరికా సంయుక్త రాష్ట్రాలు

3) జపాన్ 4) హిందూ మహాసముద్రం

(లేదా)

5) పోర్చుగల్ 6) బ్రెజిల్ 7) బంగ్లాదేశ్ 8) చైనా

$4 \times 1 = 4$ మా

మొత్తం ఎ + బి = 4 + 4 = మా.

# SSC PUBLIC EXAMINATIONS : 2021
# MODEL PAPER - 2
## SOCIAL STUDIES

**Class : X** | **Max.Marks : 100** | **Time : 3.15 Hrs.**

**నిబంధనలు :**

1. సమాధానాలు రాయటానికి 3.00 గంటలు, అదనంగా ప్రశ్నాపత్రం చదవటానికి 15 ని॥లు కేటాయించబడింది.
2. ప్రశ్నాపత్రంలో 4 సెక్షన్లు ఉన్నాయి.
3. సెక్షన్ – iv లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

### సెక్షన్ – I

**Note :** 1. ఈ సెక్షన్‌లో ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువసార్లు సమాధానం వ్రాస్తే మునుపటి సమాధానం మాత్రమే పరిగణించబడుతుంది. **12 × 1 = 12**


2. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి.

3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు

1. ఈ క్రింది వాటిలో హిమాలయ నది ఏది?
   ఎ) గోదావరి　　బి) కృష్ణా　　సి) గంగా　　డి) కావేరి
2. పశ్చిమతీర ప్రంతాన్ని 3 భాగాలుగా విభజించారు.
   1) కొంకణతీరం　　2) కెనరా తీరం　　3) .................
3. పట్టికను గమనించండి. మరియు క్రింద ఇచ్చిన ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

| రాష్ట్రం | శిశుమరణాలు 1000కి | అక్షరాస్యత శాతం 2011 |
|---|---|---|
| 1. పంజాబు | 42 | 77 |
| 2. హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 |
| 3. బీహార్ | 62 | 64 |

   ఏ రాష్ట్రంలో శిశుమరణాల రేటు తక్కువగా ఉన్నది.
4. రామయ్య వ్యవసాయరంగంలో పనిచేస్తున్నాడు. వ్యవసాయ రంగం ఏ ఆర్థిక కార్యకలాపం కిందికి వస్తుంది?
5. చెన్నై, విజయవాడ, కోల్‌కతా, భువనేశ్వర్ నగరాలలో ఈ నగరాలను వాటి స్థానం ప్రకారం దక్షిణం నుంచి ఉత్తరం దిశగా అమర్చండి.
6. క్రింద ఇచ్చిన గ్రాఫ్ ఆధారంగా కింది ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.





   1981లో లింగనిష్పత్తి ఎంత?

7. మిత్రరాజ్యాలకి ఉదాహరణ
అమెరికా, రష్యా, బ్రిటన్ .... తర్వాత దేశం ఏది?

8. ఈ క్రింది వాటిని వరుసక్రమంలో అమర్చండి.
1. చైనా ప్రజల గణతంత్రం ఏర్పాటు 2. మంచూ సామ్రాజ్యం కూల్చివేత 3. చైనాపై జపాన్ దాడి

9. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

10. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన చిత్రంలో ఉన్న వ్యక్తిని గుర్తించండి.



11. పేదల కోసం ఖర్చుపెడుతున్న ప్రతి రూపాయిలో 15 పైసలు కూడా వారిని చేరటం లేదన్ని ఎవరు?

12. ఈ క్రింద పేర్కొన్న చిత్రం దేనిని తెలియచేస్తుంది ?



## సెక్షన్ - II $8 \times 2 = 16$


**గమనిక :** 1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

13. భారతదేశంలో తూర్పుతీరంలోని సరస్సుల పేర్లు రాయండి.

14. తొలకరి లేదా మామిడి జల్లులు అనగానేమి?

15. లింగనిష్పత్తి అనగానేమి?

16. ఇచ్చిన రేఖాచిత్రపటం ఆధారంగా ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి?
గ్రామీణ భారతదేశంలో కాలరీల వినియోగం




1. గ్రామీణ ప్రాంతాలలోని అట్టడుగు వర్గాల ప్రజలు కేవలం ఎన్ని కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని వినియోగిస్తున్నారు?
2. ఏ వర్గానికి చెందిన ప్రజలు 2521 కాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకుంటున్నారు?

17. ఈ క్రింది సంఘటనలను సరైన కాల క్రమంలో అమర్చండి.
1. తీవ్ర ఆర్థిక మాంద్యం 2. రష్యావిప్లవం 3. ఐక్యరాజ్యసమితి ఏర్పాటు 4. నానాజాతి సమితి ఏర్పాటు

18. భారతదేశంలోని జాతీయ పార్టీలకు ఏవైనా రెండు ఉదాహరణలు రాయండి.

19. ఏవేని 4 ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థల పేర్లు రాయండి.

20. 1948 జనవరి 28న తనపై హత్యాయత్నం జరిగినప్పుడు గాంధీజి అన్నమాటలేవి?

## సెక్షన్ - III

**$8 \times 4 = 32$**


**గమనిక :**

1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

21. భూగోళం వేడెక్కడంలో మానవుని పాత్రను తెల్పండి.

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఏ విధమైన కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తుంది.

23. క్రింద ఇచ్చిన గ్రాఫ్ ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.




1. పై గ్రాఫ్‌లో ఏ సమాచారాన్ని పొందుపరిచారు.
2. ఏ దశాబ్ద జనాభా తగ్గుదల కనిపిస్తుంది.
3. ఏ సంవత్సరం నుంచి జనాభా నిరంతరంగా పెరుగుతుంది.
4. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా వేగంగా పెరగటానికి కారణాలు ఏమైన ఉండవచ్చు?

24. ముఖ్యమైన పర్యావరణ సమస్యల గురించి రాయండి.

25. ఐక్యరాజ్య సమితి గురించి రాయండి.

26. కింద ఇచ్చిన కాలపట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

**కాలపట్టిక**

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం | 1914 |
| రష్యా విప్లవం | 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | 1919 |
| వర్సయిల్స్ ఒప్పందం | 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | 1933 |
| రెండవ ప్రపంచయుద్ధం ఆరంభం | 1939 |
| రష్యాపై జర్మనీ దండెత్తడం | 1941 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | 1945 |
| రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు | 1941 |

1. పై కాల పట్టికలో మీరు గమనించిన అంతర్జాతీయ శాంతి సంస్థలేవి?
2. మొదటి, రెండవ ప్రపంచయుద్ధాలు ప్రారంభం అయిన సంవత్సరాలేవి?

27. సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు ఏమిటి?

25. స్వాతంత్ర్య పోరాట చివరి సం॥లో కార్మికులను, రైతాంగాన్ని ఏవిధంగా సమీకరించారు.

## సెక్షన్ - IV

**$5 \times 8 = 40$**

**గమనిక :**

1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

29. భారతీయ వ్యవసాయాన్ని హిమాలయాలు ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయి.

(లేదా)

అబ్బాయిలతో పోల్చితే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తారు?

30. సేవారంగం ఇతర రంగాలకంటే భిన్నమైనది? కొన్ని ఉదాహరణలతో వివరించండి ?

(లేదా)


భూగోళం వేడెక్కడంలో శీతోష్ణస్థితిలో మార్పులు ఏవిధంగా కారణమవుతాయి ? భూగోళం వేడెక్కడాన్ని తగ్గించటానికి కొన్ని చర్యలను సూచించండి.

31. రెండు ప్రపంచయుద్ధాల కారణాల మీద క్లుప్తంగా రాయండి?

(లేదా)

భారతదేశ విభజనకు దారితీసిన వివిధ కారనాలను పేర్కొనండి.

32. క్రింద ఇచ్చిన సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.





1. భారతదేశంలో ఎంతమంది ప్రజలకు రేషన్ షాపుల ద్వారా బియ్యం అందుతున్నాయి?
2. ఎంతశాతం గోధుమలు (భారతదేశంలో) చౌకధరల దుకాణాల నుంచి సరఫరా అవుతున్నాయి.
3. 26% మంది ప్రజలు బియ్యం పొందుతున్న రాష్ట్రం
4. ఎక్కువ శాతం మంది ప్రజలు రేషన్ షాపుల ద్వారా బియ్యం పొదుతున్న రాష్ట్రాలు

(లేదా)

క్రింద ఇచ్చి సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుండి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేసాయి.




1. రాజ్యాంగం అమలులోకి వచ్చిన సంవత్సరం

2. 2013 వరకు దాదాపు ఎన్ని రాజ్యాంగ సవరణలు చేసారు.

3. 1971–80, 1991–90 దశాబ్దాలలో జరిగిన రాజ్యాంగ సవరణలు ఎన్ని

4. ఈ గ్రాఫ్ ఏ అంశాన్ని తెలియచేస్తుంది?

33. భారతదేశం యొక్క అవుట్‌లైన్ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించండి.

1) సర్కారు తీరం 2) బెంగుళూరును రాజధానిగా కలిగి ఉన్న రాష్ట్రం

3) అరేబియా సముద్రం 4) లక్నో

(లేదా)

1) ఆరావళి పర్వతాలలో ఎత్తైన శిఖరం 2) గంగానది 3) పశ్చిమకనుమలు 4) ఇందిరా పాయింట్

33. ప్రపంచ అవుట్‌లై పటంలో ఈ క్రింది వాటిని గుర్తించండి.

1) హిట్లర్ పాలించిన దేశం 2) 1917 విప్లవం సంభవించిన దేశం

3) న్యూయార్క్ 4) అట్లాంటిక్ మహాసముద్రం

(లేదా)

1) ఆఫ్రికా ఖండం 2) పసిఫిక్ మహాసముద్రం

3) జపాన్ 4) ఆస్ట్రియా

# SSC PUBLIC EXAMINATIONS : 2021
# MODEL PAPER - 3
## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 100** **Time : 3.15 Hrs.**

### సెక్షన్ - I

**సూచన :** 1. ఈ సెక్షన్‌లో ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువసార్లు సమాధానం వ్రాస్తే మునుపటి సమాధానం మాత్రమే పరిగణించబడుతుంది. **12 × 1 = 12**

2. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి.

3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు

1. జైపూర్ - ఖండాతర్గత శీతోష్ణస్థితి
   చెన్నై - ?
   సరైన జవాబును కనుగొనండి.

2. ఈ క్రింది రాష్ట్రాలను ఉత్తర దిక్కు నుండి దక్షిణం వైపునకు అమర్చుము.
   ఒడిషా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్


3. a) లింగ నిష్పత్తి ప్రతి 100 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారని తెలియజేస్తుంది?
   b) ప్రతి చదరపు కిలోమీటరు ప్రాంతంలో ఎంతమంది నివసిస్తున్నారో జనసాంద్రత తెలియజేస్తుంది.
   పై వాటిలో ఏది సరైనది ? జవాబుపత్రంపై వ్రాయుము.

4. ఇది చిప్కో ఉద్యమం యొక్క లక్ష్యం కాదు.
   A) నేల, నీరును సంరక్షించడము B) అడవుల సంరక్షణ
   C) పర్యావరణ పరిరక్షణ D) ఖనిజాలన సంరక్షణ

5. 

   పై బొమ్మకు అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని శీర్షిక వ్రాయుమ.

6. ఈ క్రింది పట్టికను పరిశీలించుము.





   రంగాల వారీగా ఉద్యోగితా స్థాయి వాటా ఏ రంగం ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నది ?

7. న్యూడీల్ విధానము ప్రపంచ వ్యాప్తంగా <u>ప్రపంచ యుద్ధాల బాధితులను</u> ఆదుకోవడానికి ఉద్దేశించబడింది. గీత గీచిన భాగాలను సరిచేసి వ్రాయుము.

8. చైనాలో కొమింగ్‌టాంగ్ పార్టీ 'నాలుగు' గొప్ప అవసరాలను గుర్తించండి.
1. బట్టలు, 2. ఆహారము, 3. ఇళ్ళు, 4. ...... నాల్గవ దానిని పూరించుము.

9.



ఎడమ వైపు నుండి మొదటి వ్యక్తిని గుర్తించుము.

10. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన అమర జీవి ఎవరు ?

11. యల్.టి.టి.ఇ. ఉగ్రవాద సంస్థ ఈ క్రింది దేశములో కలదు ?
A) పాకిస్తాన్ B) ఇండియా C) బంగ్లాదేశ్ D) శ్రీలంక
సరైన సమాధానమును వ్రాయుము.

12. మీరాపైబీ ఉద్యమము : మణిపూర్
సారా వ్యతిరేక ఉద్యమము : కేరళ
సరైన సమాధానమును గుర్తించుము.

## సెక్షన్ - II $8 \times 2 = 16$

**గమనిక :**
1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

13.



i) భారతదేశములో పై పక్షి పేరు మీద ఉన్న దీవులేవి ?
ii) ఆ దీవులు ఏ సముద్రములో కలదు ?


14. **రెండు దేశాలను పోల్చడం**

| దేశం | 2001 లో పౌరుల నెలసరి ఆదాయం (రూపాయలలో) | | | | | |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | సగటు |
| దేశం 'క' | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | |
| దేశం 'గ' | 500 | 500 | 500 | 500 | 48000 | |

పై పట్టికను పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.
i) దేశము 'ఎ' మరియు దేశము 'బి' యొక్క సగటును కనుగొనుము.
ii) ఏ దేశములో ఆదాయ అసమానతలు ఎక్కువ ?

15. 'ఆహార వృధాను' అరికట్టడాన్ని గురించి రెండు నినాదాలు వ్రాయుము.

16. 'కనీస మద్దతు ధర' అనగానేమి ?
17. ఈ క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయుము.
రష్యా విప్లవము, ఫెర్డినాండ్ హత్య, వర్సైయిల్స్ సంధి, నానాజాతి సమితి ఏర్పాటు.
18. భారత రాజ్యాంగంలో ఏవైనా రెండు సమాఖ్య లక్షణాలను వ్రాయుము.
19.




పై గ్రాఫ్‌ను పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము..
i) భారత రాజ్యాంగానికి 2013 వరకు ఎన్ని సవరణలు జరిగాయి ?
ii) 1971–80 మరియు 1981–90 మధ్య కాలములో భారత రాజ్యాంగానికి జరిగిన సవరణల సంఖ్యలో మార్పు ఉన్నదా ?
20. దేశ విభజనకు సంబంధించి ఏవైనా రెండు కారణాలను పేర్కొనుము.

## సెక్షన్ - III **8 × 4 = 32**

**గమనిక :**
1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

21. పాఠశాల విద్యార్థుల సంక్షేమం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తీసుకొన్న ఏవైనా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను పేర్కొనుము.
22. ప్రపంచీకరణ భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. ఇరైవ సంవత్సరాల తర్వాత ప్రపంచము ఎలా ఉండబోతుందో ఊహించి వ్రాయుము.
23. "వలసదారుల కుటుంబాల పిల్లలు ఎక్కువమంది పాఠశాల మధ్యలోనే మానేస్తున్నారు. దీనితో ఏకీభవిస్తావా? సమాధానాన్ని సమర్థింపుము.
24.



ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

i) ఆరావళి పర్వతాలు ఏ దిక్కున వ్యాపించి ఉన్నవి ?

ii) పశ్చిమ కనుమలకు, తూర్పు కనుమలకు మధ్య విస్తరించి ఉన్నది ఏది ?

iii)ద్వీపకల్ప పీఠభూమిలో ఈశాన్య దిక్కున వ్యాపించి ఉన్న పీఠభూమి ఏది ?

iv)దక్కను పీఠభూమి యొక్క ఆకారము ఎలా ఉంటుంది ?

25. అక్షరాస్యాలు, మిత్రరాజ్యాలు, త్రైపాక్షిక ఒడంబడిక మరియు త్రైపాక్షిక కూటమి వైపు రెదు ప్రపంచ యుద్ధాలలోనూ పాల్గొన్న దేశాలను పట్టిక రూపములో వ్రాయుము.


ఆస్ట్రియా, యు.ఎస్.ఎస్,ఆర్, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, యు.ఎస్.ఎ.

26. బ్రిటీషు వారి విభజించు పాలించు విధానానికి సంబంధించి ఏవైనా నాలుగు ఉదాహరణలు వ్రాయుము.

27. ప్రభుత్వ పనితీరును మెరుగుపరచుటలో సమాచార హక్కు చట్టం ఎలా ఉపయోగపడుతుంది ?

28.

భారతదేశం, పాకిస్తాన్‌ల సైనిక ఖర్చు




పై గ్రాఫ్‌ను పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

i) ఏ దేశము యొక్క మిలటరీ వ్యయము ఎక్కువగా ఉన్నది ?

ii) స్థూల జాతీయోత్పత్తి ప్రకారము ఏ దేశము యొక్క మిలటరీ వ్యయము ఎక్కువ ?

iii) పై గ్రాఫ్‌ను పరిశీఇంచిన పిమ్మట, భారత్, పాకిస్థాన్‌ల మిలటరీ వ్యయము గురించి ఎలాంటి అభిప్రాయం కలుగుతుంది ?

iv) భారత పాకిస్థాన్‌ల మధ్య శాంతి పరఢవిల్లుతున్నదని పై గ్రాఫ్ తెలియజేస్తున్నదా ?

## సెక్షన్ - IV $\qquad 5 \times 8 = 40$

**గమనిక :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

29. "భూగోళము వేడెక్కడానికి మానవ కార్యకలాపాలు కారణాలు అవుతున్నాయి" నీవు సమర్థిస్తావా ? వ్యతిరేకిస్తావా? సమీధానాన్ని సమర్థింపుము. (లేదా)

"ఖనిజాలను ఎక్కువగా వెలికితీసి ఉపయోగించడము మరియు ఇతర సహజ వనరులను ఉపయోగించడము భవిష్యత్తులో అభివృద్ధిని కుంటుపరుస్తుంది. దీనితో నీవు ఏకీభవిస్తావా ? సమాధానాన్ని సమర్థింపుము.

30. నాజీల కాలములో జర్మనీలో వచ్చిన పరిపాలనా పరమైన మార్పులేవి ?

(లేదా)


భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తొలి కాలములో సామాజిక మరియు ఆర్థిక మార్పు కోసం తీసుకున్న చర్యలేవి?

31. అసంఘటిత రంగములో శ్రామికులు ఈ క్రింది విషయాలపై భద్రత కోరుతున్నారు. వేతనాలు, ఉద్యోగ భద్రత ఉదాహరణలతో వివరింపుము.

(లేదా)

తూర్పు తీరమైదానము మరియు పశ్చిమ తీర మైదానము మధ్య పోలికలు మరియు భేదాలు ఏవి ?

32. 'పై' రేఖాచిత్రమును పరిశీలించుము.




ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.


i)2019 ఎన్నికల తర్వాత ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది ?

ii) లోక్‌సభలో 2019 ఎన్నికల తర్వాత ప్రధాన రాజకీయ పార్టీ ఏది ?

iii) లోక్‌సభలో ఎన్.డి.ఎ కూటమి సాధించిన సీట్లెన్ని ?

iv)2019 లోక్‌సభలో అత్యధిక స్థానాలు సాధించిన ప్రాంతీయ పార్టీ ఏది ?

(లేదా)




పై చార్టును పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

i) రష్యాలో అంతర్యుద్ధము యొక్క తక్షిణ ఫలితమేమి ?

ii) 'రక్తపంకిలమైన ఆదివారము' రష్యాలో జార్ చక్రవర్తి పదవి కోల్పోయిన తర్వాత జరిగింది. ('తప్పు' మరియు 'ఒప్పు'ను గుర్తించుము)

iii)రష్యాలో కొమ్మిన్‌టర్న్ ఏర్పడిన ఎన్ని సంవత్సరాల తర్వాత భూములు సమాజపరం చేయడం జరిగింది?

iv)రష్యాలో అంతర్యుద్ధము యొక్క కాలము ఏది ?

33. ఈ క్రింది అంశాలను పటములో గుర్తించుము.

A. భారతదేశ అవుట్‌లైన్ పటములో ఈ క్రింది వాటిని గుర్తించుము.

1) భారదేశాన్ని శ్రీలంకను వేరేచేస్తున్న జలసంధి

2) కోల్‌కత్తా రాజధాని గల రాష్ట్రము

3) $K_2$ శిఖరము

4) లఢక్

(లేదా)

1) తూర్పు కనుమలు

2) ఢిల్లీ

3) భారతదేశపు గొప్ప ఎడారి

4) గోవా

B. ప్రపంచ అవుట్‌లైన్ పటములో ఈ క్రింది వాటిని గుర్తించుము.

1) రెండవ ప్రపంచ యుద్ధములో అణుబాంబు వలన నష్టపోయిన దేశము

2) ఫ్రాన్స్The state which has kolkatta as its Capital

3) ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వము గల ఆసియా దేశము

4) యూరోపియన్ ఖండాలను అమెరికా ఖండాలను వేరుచేస్తున్న సముద్రము

(లేదా)

1) ఫాసిజమ్ పుట్టిన దేశము

2) భారతదేశముతో ఎక్కువ సరిహద్దు పంచుకొనే దేశము

3) కెనడా

4) స్పెయిన్

❖❖❖❖❖